విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24,జనవరి 2024

అనంత రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

సీఎం కాన్వాయ్ ని అడ్డుకున్న సీపీఐ నేతలు....అరెస్టు చేసిన పోలీసులు

పోలీసులు బలవంతంగా అరెస్టు చేస్తున్న దృశ్యం

నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

మారు వేశంలో సీఎం సభకు వెళ్లిన సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర - ఉరవకొండ : నిత్యం కరువు కాటకాలకు గురవుతున్న అనంతపురం జిల్లా రైతులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి తదితరులు అడ్డుకొని నిరసన తెలిపారు. మంగళవారం ఉరవకొండలో మహిళల పొదుపు సంఘాల ఖాతాలోకి డబ్బు జమ చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్నట్లు తెలుసుకున్న సిపిఐ పార్టీ నాయకులు మారువేషంలో వచ్చి హెలికాప్టర్ స్థలం నుంచి బహిరంగ సభకు ముఖ్యమంత్రి వెళ్తుండగా అడ్డుకున్నారు. గమనించిన పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి నిర్బంధించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు అన్ని రకాల పంటలను తీవ్రంగా నష్టపోయారని రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో కరువు పరిస్థితులను అంచనా వేయడానికి కేంద్ర బృందాలు వచ్చి నివేదికలు పంపినప్పటికీ రైతులకు ఇప్పటివరకు పరిహారం అందలేదన్నారు. గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కాలుకు నీరు ఆగిపోవడంతో 30 వేల ఎకరాల్లో రైతులు సాగు చేసిన మిర్చి తదితర పంటలు చేతికొచ్చే సమయంలో నీరు లేక పంట దిగుబడిని కోల్పోయారని తెలిపారు. ఎకరాకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు రైతులు పెట్టుబడులు పెట్టి అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. హంద్రీనీవా కాలువ నుంచి జి బి సి కాలువకు నీటిని సరఫరా చేసే అవకాశం ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల చేయలేకపోయారని తెలిపారు. దీనివల్ల కోట్లాది రూపాయల పంటను రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.జిబిసి రైతుల యొక్క పంట నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఉరవకొండ ప్రాంతంలో 55 వేల ఎకరాలకు నీటిని అందించే బిందు సేద్యం పథకాన్ని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తయ్యాయని మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని దీనివల్ల రైతులకు తీరని నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు సంబంధించి బైజూస్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకున్నదని. ఈ సంస్థ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని తక్షణమే బై జ్యూస్ కంపెనీతో ఒప్పందాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఉరవకొండ తాలూకా సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి జే. మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయిస్వామి ,ఆనంద్, మోహన్ ఉన్నారు.

సీఎం జిల్లా పర్యటనలో నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న సీపీఐ ఏఐఎస్ఎఫ్ నాయకులను మార్గమధ్యంలో అరెస్టు చేసిన పోలీసులు

పరిటాల రవి వర్ధంతికి భారీగా ఏర్పాట్లు

స్వయంగా పర్యవేక్షించిన మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర - రాప్తాడు : పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని తరగని జ్ఞాపకం దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర అని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. నేడు రామగిరి మండలం వెంకటాపురంలో జరగనున్న పరిటాల రవి 19వ వర్ధంతికి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. పరిటాల ఘాట్ ను ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అందంగా అలంకరించనున్నామన్నారు. అలాగే వేలాది మందికి అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పరిటాల రవి మరణించి 19ఏళ్లు అవుతున్నప్పటికీ.. ప్రజల గుండెల్లో ఆయన ఇప్పటికీ జీవించే ఉన్నారని అన్నారు. అందుకే ప్రతి ఏటా వర్ధంతికి భారీ స్థాయిలో అభిమానులు తరలివచ్చి అయన ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారని తెలిపారు. ప్రజలు మాపై చూపిస్తున్న ప్రేమ.. తమపై మరింత బాధ్యత పెంచుతోందన్నారు. ఈ ఏడాది వర్ధంతిని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించుకున్న తర్వాత వెంకటాపురం రావాలని వారు విజ్ఞప్తి చేశారు. టిడిపి నాయకులు, పరిటాల అభిమానులు వేలాదిగా తరలివస్తున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

ఓపెన్ స్కూల్లో స్పెల్ -2 అడ్మిషన్స్ కొరకు అవకాశం

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము(ఏపీఓఎస్ఎస్) ద్వారా 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో స్పెల్ -2అడ్మిషన్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము సంచాలకులవారు22-01-2024తేదీ నోటిఫికేషన్ జారీ చేశారు. పదవ తరగతిలో చేరుటకు గాను 14 సంవత్సరములు నిండినవారికి,ఇంటర్మీడియట్ కు చేరుటకు గాను పదవ తరగతి పాసై15 సంవత్సరములు నిండిన వారు దరఖాస్తులు చేయుటకు అర్హులు.స్పెల్ 2నందు అడ్మిషన్ పొందిన పదవ తరగతి,ఇంటర్మీడి యట్ అభ్యాసకులకు జూన్ /జులై 2024లో పరీక్షలు నిర్వహించబడును. వీరికి ఏప్రిల్, మే మరియు జూన్ నెలల్లో (స్పెషల్ పర్సనల్ కాంటాక్ట్ ప్రోగ్రాం)పీసీపీ క్లాసెస్ నిర్వహించబడును.స్పెల్ -2నందు అడ్మిషన్ పొందు అందరూ అభ్యాసకులకు పై విషయం గమనించగలరు. ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగాకోరుతున్నాము. అదనపు సమాచారం కొరకు వెబ్ సైటును లేదా జిల్లా విద్యాశాఖ ఓపెన్ స్కూలు కార్యాలయం నందు గాని మీకు సమీపంలోని ఏఐ సెంటర్ ను సంప్రదించి పూర్తి వివరములు పొందగలరని జిల్లా విద్యాశాఖ అధికారి వి. నాగరాజు ఓ ప్రకటనలో తెలియజేశారు.

ప్రవేశ వివరములు...రిజిస్ట్రేషన్ మరియు అడ్మిషన్ల ప్రారంభ తేదీ22-01-2024...అప్లికేషన్ ఆన్లైన్ లో సబ్మిట్ చేయడానికి చివరి తేదీ 30-01-2024. అడ్మిషన్ ఫీజు తో పాటు అడిషనల్ ఫీజు రూ 1000 చెల్లించుటకు చివరి తేదీ 31-01-2024.

రాయదుర్గం మీదుగా అయోధ్యకు ఎక్స్ ప్రెస్ రైళ్లు

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : అయోధ్యలో రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరిగిన సందర్భముగా యాత్రికులు ఆలయాన్ని దర్శించే నిమిత్తం నైరుతి రైల్వే ఆరు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు నైరుతి రైల్వే అసిస్టెంట్ ట్రాన్స్పోర్ట్ మేనేజర్ బిఎల్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇవి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య టర్మినల్ బెంగళూరు, మైసూరు ,తుంకూరు, చిత్రదుర్గ ,వాస్కోడగామా నుండి అయోధ్యకు ప్రత్యేక రైలు ప్రయాణిస్తాయి. ఇందులో వాస్కోడగామా సర్వీసు మినహా మిగిలిన 5 రైళ్లు రాయదుర్గం మీదుగా ప్రయాణిస్తాయి. రాయదుర్గం ప్రాంత ప్రయాణికులు ఈ రైల్వే సర్వీసుల ద్వారా అయోధ్యకు వెళ్లి రావచ్చు అని తెలిపారు. మరిన్ని వివరాలకు నైరుతి రైల్వే శాఖ విడుదల చేసిన ఉత్తర్వులను పరిశీలించగలరు.

వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే విధానాన్ని తక్షణమే ఉపసంహరించండి

విశాలాంధ్ర-పామిడి: వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే విధానాన్ని తక్షణమే ఉప సహకరించుకోవాలని ఏపీ ట్రాన్స్కో ఏఈ మధుసూదన్ కు సీపీఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యుడు రహీం మాట్లాడుతూ మన రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితి ఏర్పడిందన్నారు. గత 50 సంవత్సరాల్లో లేని కరువు ఈ సంవత్సరంలో వచ్చిందన్నారు.వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. దానివల్ల లక్షలాది రూపాయలు పంట నష్టం జరిగిందన్నారు.ఈ వైసిపి ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే విధానాన్ని తక్షణమే ఉపసంహా రించుకోవాలని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వి చౌడప్ప,సిపిఐ మండల కమిటీ సభ్యుడు నాగరాజు, వెంకటరామిరెడ్డి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశ చెస్ పోటీలకు ఎంపికైన మెడికో దీపక్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఈనెల 26 నుంచి 28 వరకు తిరుచురాపల్లి భారతీదాసన్ యూనివర్సిటీలో జరిగే దక్షిణ భారత దేశ అంతర విశ్వవిద్యాలయాల చెస్ పోటీలకు అనంత వైద్య కళాశాల మొదటి సంవత్సరం వైద్య విద్యార్థి బి.దీపక్ ఎంపికైనట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలోనే దీపక్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ పోటీలలో ప్రథమ స్థానం సంపాదించి దక్షిణ భారతదేశ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వైద్య విద్యార్థి దీపక్ ను తన చాంబర్ లో అభినందించారు. చదువుతోపాటు క్రీడలలో కూడా వైద్య విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని, వారిలోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ అభినందనీయుడన్నారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ వైద్య విద్యార్థి బి. దీపక్ పాల్గొన్నారు.

రాజకీయాలకి అతీతంగా సంక్షేమ పథకాలు

వైఎస్సార్ ఆసరా సభలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - ఉరవకొండ : పార్టీలతో భేదం లేకుండా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే గొప్ప ప్రజాస్వామిక వాదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి కొనియాడారు. పథకం కింద డ్వాక్రా మహిళలకు నాలుగో విడత రుణమాఫీ మొత్తాన్ని మంగళవారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి డ్వాక్రా మహిళల ఖాతాలకు జమ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఉరవకొండ నియోజకవర్గంలో రూ.3000 కోట్లతో వివిధ పథకాలు అభివృద్ధి పనులు అమలయ్యాయని చెప్పారు. డ్వాక్రా మహిళల 25 వేల కోట్ల రూపాయల అప్పును తీర్చిన ఘనత సీఎం జగన్ దే అన్నారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి - సంక్షేమం టీడీపీ నేతలకు కనిపించలేదని విమర్శించారు. వైఎస్సార్ సీపీ కండువా వేసుకున్న వారికి మాత్రమే సంక్షేమ పథకాలు ఇస్తామంటే టీడీపీ, జనసేన, కమ్యూనిస్టు పార్టీల్లో ఒక్కరైనా ఉండేవారా? అని ప్రశ్నించారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని, పార్టీ కండువా కప్పుకుంటేనే లబ్ధి చేకూరుస్తామని చెప్పేవాళ్లన్నారు. పయ్యావుల కేశవ్ కు ఎన్నికల ముందు మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారని అలాంటి వారి మోసపు మాటలకు ప్రజలు మోసపోవద్దని కోరారు. సీఎం జగన్ రాష్ట్ర ఆదాయం పెంచేలా నిర్ణయాలు తీసుకున్నారని, మహిళల్లో చిరునవ్వులు చిందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఉరవకొండకు మరిన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని తీర్చాలని విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్ ను కోరారు. జీడిపల్లి రిజర్వాయర్ వరకు హంద్రీనీవాను ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించారని, ఉరవకొండ ప్రాంతంలో 75 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే లాగున గతంలో మాట ఇచ్చామని ఆ మాట మేరకు సాగునీరు ఇవ్వాలని, అందుకు డిస్ట్రిబ్యూటరీలు పిల్ల కాలువలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని విశ్వేశ్వర రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. జీడిపల్లి రిజర్వాయర్ కింద నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తో పాటు ఆర్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. ఉరవకొండ పట్టణంలో ప్రస్తుతం జగనన్న కాలనీలో 8వేల ఇళ్ళు నిర్మిస్తుండగా అదనంగా మరో మూడు వేల ఇళ్ల మంజూరు చేయాలన్నారు. అలాగే ఉరవకొండ పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే పెన్నహోబిలంలో బాలికల కళాశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించారు. ముఖ్యమంత్రి కూడా విశ్వేశ్వర్ రెడ్డి ప్రతిపాదించిన హామీలను అమలు చేయడానికి సానుకూలంగా స్పందించారు. ఇంకా ఈ బహిరంగ సభలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్సీలు వై శివరామరెడ్డి, మంగమ్మ, తలశిల రఘురాం, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రాంరెడ్డి వై వెంకట్రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, శంకరనారాయణ, ఎంపీలు టి రంగయ్య గోరంట్ల మాధవ్, జెడ్పి చైర్ పర్సన్ బోయగిరి జమ్మ, ఏ డి సి సి బ్యాంక్ చైర్పర్సన్ లిఖిత, హౌరా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, టీటీడీ బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, జిల్లా కలెక్టర్ గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జడ్పీ సీఈఓ నదియా, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకారులు ముందస్తుగా అరెస్ట్

విశాలాంధ్ర-కణేకల్లు: జగన్మోహన్ రెడ్డి ఉరవకొండ పర్యటనను సీపీఐ ,సిపిఎం, ఏఐఎస్ఎఫ్ ,పి డి ఎస్ యు సంఘం నాయకులు అడ్డుకుంటారని, అక్రమంగా అరెస్ట్ లు చేయడం సరికాదని సీపీఐ కనేకల్ మండల కార్యదర్శి గౌస్ పీర్ పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం కనేకల్ మండల కార్యదర్శి కే. నాగరాజు, ఏఐఎస్ఎఫ్ కనేకల్ మండల కార్యదర్శి శాంతరాజు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, పి డి ఎస్ యు కనేకల్ మండల కార్యదర్శి శశి కుమార్, సిఐటియు రాముడు ను కనేకల్ పోలీస్ లు ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానన్న సీఎం ఎక్కడ, రాష్ట్రంలో అధిక నిత్యవసరల ధరలపై అరికట్టలేని సీఎం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా చేసిన సీఎం రాష్ట్ర యువతను నిరుద్యోగులుగా మార్చేసిన సీఎం, రాష్ట్రంలో పరిశ్రమలను కనపడకుండా చేసిన సీఎం, విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మకం,కడప స్టీల్ ప్లాంట్ లో నిర్మాణం చేపట్టక పోవడం రాష్ట్రంలో ప్రజలకు యువతకు ఉపాధి లేకుండా చేసిన సీఎంమన్నారు. రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తెచ్చిన సమూల మార్పులతో విద్యార్థుల జీవితాలు అస్తవ్యస్తమని, యువతకు భరోసా ఇవ్వలేని సీఎం రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో కాకుండా అప్పులు రాష్ట్రంగా తీర్చదిద్ద దానికి ముఖ్య పాత్ర తీసుకున్నరన్నారు. సీఎం గడిచిన నాలుగున్నర ఏళ్ల లో పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పూర్తి చేయలేక పోయారన్నారు. రాష్ట్రానికి రాజధాని ఎక్కడ సీఎం అనేక హామీలతో పాదయాత్రలో ఇచ్చినటువంటి ఏవైతే రాష్ట్ర ప్రజా శ్రేయస్సు కొరకు హామీలు ఇచ్చారో వాటిని కూడా నెరవేర్చమని సిపిఐ నాయకులు, సిపిఐ అనుబంధ సంఘాలు అయినటువంటి విద్యార్థి యువజన సంఘాల నాయకులు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు అడిగితే మాపై మీరు మీ ప్రభుత్వం జులం ప్రదర్శించడం అణిచివేతకు గురిచేయడమన్నారు. నోటీసులు ఇప్పిస్తూ ఉద్యమాలు అంచి వేసే దిశగా మీరు ఈ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయడం తప్ప, ఈ రాష్ట్రానికి మీరు చేసింది ఏమీ లేదని, రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమయంగా మారిపోయిందన్నారు. ఇప్పటికైనా రానున్న ఎన్నికల్లో ఓటు హక్కుతో తగిన బుద్ధి చెప్పి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధావులు అందరు కూడా తెలియజేస్తున్నామన్నారు. అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కనేకల్ మండల కార్యదర్శి గౌస్ పీర్, సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ కనేకల్ మండల కార్యదర్శి శాంతరాజు, పిడిఎ స్యు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, పి డి ఎస్ యు మండల కార్యదర్శి శశి కుమార్, సిఐటీయు రాముడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

- ప్రజలపై పన్నుల భారం
- రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కు నెట్టింది
- ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-రాప్తాడు: వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం.. ప్రజలపై పన్నుల భారం వేయడంతోపాటు ఎక్కడా అభివృద్ధి జరగక పోగా.. పదేళ్లు వెనక్కు తీసుకెళ్లిందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మరోసారి వైసీపీ వస్తే..రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరన్నారు. ఐదేళ్లలో ఏ ఒ?క్కరి జీవితం బాగుపడలేదు సరికదా.. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. సగటు వ్యక్తి ఆదాయం పెరగలేదని.. ఎక్కడా కొత్తగా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇక ప్రజలపై పన్నుల భారం, ఛార్జీల భారాన్ని మోపుతూ అష్టకష్టాలకు గురి చేస్తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్సు ఛారీలు, చివరకు చెత్త పై కూడా పన్నులు వేసిన చెత్త ముఖ్యమంత్రి అని వ్యాఖ్యానించారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఏ రోజూ విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశామన్నారు. ఇప్పుడు సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలన్నారు. ఇక మద్యపాన నిషేధం అన్న జగన్ నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అన్ని రకాలుగా ప్రజల్లో నమ్మకం కోల్పోయిన జగన్ ఇప్పుడు ఎమ్మెల్యేలను మారుస్తున్నారన్నారు. అది కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలను మాత్రమే మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కానీ మార్చాల్సిందే ఎమ్మెల్యేలను కాదని.. మిమ్మల్ని అనేది ప్రజలు రేపు ఓటు ద్వారా చెబుతారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో చూపిస్తుందన్నారు.

అనంత నగరంలో బాహుబలి ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : తెలుగు సినీ చరిత్రలో రికార్డులు సాధించిన బాహుబలి సెట్టింగును ఇప్పుడు మన అనంతపురం ప్రజలకు, చిన్నారులకు, గృహిణిలకు అందరికి అందుబాటులోకి షణ్ముఖ ట్రేడ్ ఫేర్ ఆధ్వర్యంలో తీసుకోచ్చారు. అనంతపురంలోని స్థానిక గుత్తి రోడ్లోని మార్కెట్ యార్డ్ ప్రక్కన కెటిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ప్రతి రోజు సాయంత్రం 4-30నుంచి రాత్రి 9-30గంటల వరకు నిర్వహించబడును. ఎగ్జిబిషన్లో జాయింటవీల్,టోరా టోరా,డ్రాగన్ ట్రైన్,వాటర్ బోట్, కొలంబస్, బొంబాయి జ్యువెలరీ, చిన్న పిల్లల ఆట వస్తువులు, గృహోపకరణ వస్తువులు, ఐస్క్రీమ్,చాట్ మసాలా,పాపడ్, నోరురించే పీచుమితాయి, సిమ్లా మిర్చి బజ్జీ ఎన్నో మరెన్నో ఆట వస్తువులు ఉంటాయని బాహుబలి ఎగ్జిబిషన్ మేనేజర్ తెలిపారు.

పోరాడి విజయం సాధించిన అంగన్వాడీలకు జేజేలు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 43 రోజులపాటు పోరాడి ప్రభుత్వ మెడలు వంచి విజయం సాధించిన అంగన్వాడీలకు సిఐటియు జేజేలు తెలుపుతున్నదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున అన్నారు. ప్రభుత్వంతో పోరాడి విజయం సాధించిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా మండలం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. అంగన్వాడీలు ఏర్పాటు చేసిన కేకును సిఐటియు జిల్లా సహాయ నాయకులు, కేక్ కట్ చేసి వర్కర్లకు అందించారు. ఎంతటి మొండి ప్రభుత్వమైనా,ముఖ్యమంత్రి అయిన మెడలో వంచి తమ హక్కులను సాధించుకుంటామని చాటి చెప్పిన ఈ పోరాటం చిరస్థాయిగా గుర్తుండిపోతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ అంగన్వాడీల చేస్తున్న సమ్మె పట్ల ఎంత నిరంకుశంగా వ్యవహరించినప్పటికీ అంగన్వాడీలు మాత్రం వెనకడుగు వేయకుండా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేసిన పోరాటంలో ఎట్టకేలకు అంగన్వాడీలు విజయం సాధించారని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కార్మిక వర్గం హక్కుల కోసం వారి సంక్షేమం కోసం సిఐటి చేసే పోరాటంలో కార్మికులందరూ ఇదే చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.

యువతకు టీడీపీతోనే భవిష్యత్తు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: యువతకు టీడీపీతోనే భవిష్యత్తు సాధ్యమని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైకుంఠం మధుకర్ చౌదరి ఆధ్వర్యంలో వెయ్యి బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అర్బన్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, రాంనగర్ బ్రిడ్జి, సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. బైక్ ర్యాలీని ను వైకుంఠం ప్రభాకర్ చౌదరి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏ ఉత్సాహాన్ని అయితే పాదయాత్ర ద్వారా కార్యకర్తలకు ప్రజలకు భరోసా ఇచ్చి చైతన్య పరిచాడో అదే రెట్టింపుగా ఈరోజు అనంతపురం నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పార్టీ విలువలు సిద్ధాంతాలు, తప్పకుండా ఆచరణ యోగం చేయడానికి అదేవిధంగా ప్రజలు ఆశించే రీతిలో పార్టీ పరంగా భవిష్యత్తులో వెళ్లడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు . పార్టీ మీద యువతకు ఉన్న అభిమానానికి ప్రత్యక్ష దర్పణం ఈ కార్యక్రమం అన్నారు. ర్యాలీ అనంతరం వైకుంఠం మధుకర్ చౌదరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, భారీ కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా లోకేష్ యువతకు ఆదర్శమని... వైసిపి ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించినా మొక్కవోని ధైర్యంతో పాదయాత్ర పూర్తి చేశారన్నారు. రాబోయే కాలనికి కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు సా లార్ భాష, దేవల్ల మురళి, డిష్ నాగరాజు, నటేష్ చౌదరి,నారాయణస్వామి యాదవ్,రాజారావు,సుధాకర్ యాదవ్, బొమ్మినేని శివ,డైమండ్ రఫీ, వన్నూరప్ప, మార్కెట్ మహేష్,గోపాల్ గౌడ్,జేయం భాష,బంగి నాగ,ముక్తియార్, సతీష్, అన్వేష్, పని, సుజన్ , రఘు, నాని, చరణ్, యువత, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24,జనవరి 2024

సత్యసాయి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంగళవారం జిల్లా పర్యట నలో భాగంగా రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ ఆసరా పథకం ద్వారా నిధులను విడుదల చేసేందుకు రాజధాని నుండి బయలుదేరి ముఖ్యమంత్రి అనంత పురం జిల్లాలోని ఉరవకొండకు వెళ్లేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రికి విమానా శ్రయం లో రాష్ట్ర విద్యుత్,అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి,కేతిరెడ్డి వెంకటరా మిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మడకశిర తిప్పేస్వామి, సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధి చలం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, ఎంపీపీ ఏవి రమణారెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఓబుళపతి, పుడా చైర్మన్ లక్ష్మీ నరసమ్మ, హిందూపురం వైఎస్ఆర్సిపి ప్రతినిధి టిఎస్ దీపక్, ఏపీ అగ్రోస్ డెవలప్మెంట్ చైర్మన్ నవీన్ నిశ్చల్,హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో భాగ్యరేఖ, తాసిల్దార్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉరవకొండకు బయలుదేరి వెళ్లారు. తిరిగి సభ ముగించుకుని సాయంత్రం నాలుగు గంటల 40 నిమిషాలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో అమరావతి బయలుదేరి వెళ్లారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్పందన కరువు

విశాలాంధ్ర - అగళి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెపట్టుతున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్పందన కరువైంది. మండలంలోని ఇరిగేపల్లి పంచాయితీలో మంగళ వారం గ్రామసచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం మూలంగా ప్రజలకు ఆరోగ్య సురక్ష పట్ల అవగాహన లేకపోవడం తో తక్కువ సంఖ్యలో ఆరోగ్య సురక్షకు హాజరై వైద్యాపరీక్షలు చేయించుకొన్నారు. ఒక రకంగా కార్యక్రమం చేసాం ముగించాం అనే రీతిలో చేసి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడచారనే విమర్శలు వ్యక్తం అవుతుంది. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఎవరూ హాజరు లేకపోవడం గమనార్హం. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అంతగానో దోహదపడుతాయన్నా ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టుతుంది కాని మండలం లో ప్రభుత్వ ఆశయాలకు అధికారులు విరుద్ధంగా వ్యవహారిస్తు న్నారనే అభిప్రాయం ప్రజల నుండి వ్యక్తం అవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కేవలం 22 మంది రోగులు మాత్రమే వైద్య పరీక్షలు చేయించుకోగా అందులో 12 మంది కంటి పరీక్షలు చేయించుకు న్నారు.ఈసందర్భంగా వైద్యాధికారులు గాయత్రి శ్రీనివాసులు,బాల ప్రణీత్,మహబూబ్ ఛాంద్, వైద్యప రీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాయత్రి హేమంతరాజు పంచాయతీ కార్యదర్శి రంగనాథ్, వైద్య సిబ్బంది సూపర్వైజర్ జయమ్మ, ఏఎన్ఎంలు గంగిరెడ్డి, ఎంఎల్హెచ్పి లు,ఆశాకార్యకర్తలు మహాలక్ష్మి,లక్ష్మమ్మ,బాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె విరమింపు

విశాలాంధ్ర-పరిగి: మండల కేంద్రంలో బీరలింగేశ్వర స్వామి ఆలయంలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెను విరమిస్తున్నామని, వెంటనే విధులకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. వేతనాల పెంపు విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అంగన్వాడీలకు అందించే మెనూ ప్రభుత్వం సక్రమంగా అందించాలని తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తల పోరాటాలే విజయానికి చిహ్నం

విశాలాంధ్ర-ధర్మవరం: అంగన్వాడి కార్యకర్తలు గత 42 రోజులుగా రాష్ట్రవ్యా ప్తంగా చేసిన పోరాట ఫలితమే ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చి 11 డిమాండ్లను అమలు చేసే విధంగా ఒప్పుకోవడం నిజంగా అంగన్వాడీ కార్యకర్తల విజయము అని సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆ యొక్క రైతు సంఘం నాయకులు పెద్దన్న తెలిపారు. అనంతరం వారు రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, అయుబ్ కాన్ ,ఐకాన్ ట్రాన్స్పోర్ట్ రంగం రాష్ట్ర నాయకులు రఫీ, బాలాజీ, అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రకళ, గోవిందమ్మ తో పాటు పోతక్క, బీబీ, ఫాతిమా, మాన్సాలని దేవి, విజయలక్ష్మి, భువనేశ్వరి, సెకండ్ లీడర్స్ అండ్ హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: వాహనదారులందరూ కూడా రోడ్డు భద్రత నియమ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కూడలిలో ప్రజలకు, వాహన దారులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతివేగం ప్రమాదానికి అవకాశం ఉంటుందని, నెమ్మదిగా వెళ్ళినప్పుడే సుఖవంతమైన ప్రయాణం లభిస్తుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు.సీటు బెల్టు ధరించడం వలన ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సెల్ఫోన్ అవకాశం ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించాలని దానిని అతిగా వాడితే ప్రమాదకరంగా అందరి జీవితాలను ఆక్రమిస్తుంది అని తెలిపారు. సెల్ఫోన్ మాటలు వరకు మాత్రమే పరిమితం చేయాలని అప్పుడే మీ ప్రయాణం సురక్షితం అవుతుందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనదారులతోపాటు బాటసారుల యొక్క ప్రాణాలు కూడా పోతాయని తెలిపారు. మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి ప్రమాదాలకు గురై అంగవైకల్యంతో లేదా మీ మరణముతో మీ కుటుంబాన్ని శిక్షించకండి అని తెలిపారు. తదుపరి రోడ్డు అవేర్నెస్ యొక్క కరపత్రాలను ప్రజలకు వాహనదారులకు పంపిణీ చేశారు.

గ్రంథాలయమునకు జానపద గ్రంథాలు అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మెయిన్ బజార్లో గల క్రియాశక్తి ఒడియా గ్రంథాలయమునకు ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రముఖ పేరుగాంచిన క్రియాశక్తి ఒడియా ధర్మారం చెరువు ఏడు మరువులు కలిగిన ఈ చెరువు నిర్మాణకర్త సామంత రాజు జానపద గ్రంథాలను గ్రంథాలయ సిబ్బంది శివమ్మకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తన జానపద గ్రంథాలు రాయలసీమ వాసులు అందరికీ సుపరిచితమైన అని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయమును వచ్చేందుకు ఆసక్తి చూపాలని, ఎన్నో పుస్తకాలు, గ్రంథాలు ఉంటాయని వాటి వల్ల విజ్ఞానమును పెంపొందించుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చికిచెర్ల కృష్ణారెడ్డి,కళా జ్యోతి అధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామ ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యము అని మండల వైద్యాధికారి పుష్పలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండవ విడత జరిగింది. అనంతరం మండల వైద్యాధికారి పుష్పలత మాట్లాడుతూ ఈ సురక్ష కార్యక్రమములో 375 మందికి వైద్య చికిత్సలను అందించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ నివేదిత, డాక్టర్ వెంకటేశ్వర్లు చేత వైద్య చికిత్సలను అందించి విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో- నబి, పంచాయతీ కార్యదర్శి మురళి, సర్పంచు మౌనిక, సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్పి లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యువనాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అగళి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,యువ నాయ కుడు,నారా లోకేష్ 41 వ జన్మదినాన్ని మండల టీడీపీనాయకులు ఘనంగా జరిపారు. రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడంలోనూ, కష్టకాలంలో టీడీపీ పార్టీని ముందుకు నడిపడంలో లోకేష్ చూపిన ధైర్య సాహసాలు , తెలుగుదేశంపార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తున్న లోకేష్ గారి 41 వా జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం చాలా ఆనంద దాయకమని జడ్పీటీసీ ఉమేష్ కొనియాడారు. వారికి ఆదేవదేవుడు ఆయుః, ఆరోగ్య, అష్టైశ్వర్యాలను ఇచ్చి,ఎల్లప్పుడూ ఆనందంగా ఉండేటట్టు అనుగ్రహించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పట్టు రైతులు, రీలర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం పట్టు రాయితీలు ప్రోత్సాహకాల కొరకు నేడు ఏడవ రోజుకు చేరుకున్న పట్టు రైతులు, రీలర్ల సమ్మె తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ పట్టుగూళ్ల మార్కెట్ ఎదురుగా, రోడ్డుపై పట్టుగూళ్ల సంచులను ఉంచి పట్టు రైతులు, రీలర్లు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. పట్టు రైతులకు, రీలర్లకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ 67 కోట్ల బకాయిలు చెల్లించాలంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమానికి మద్దతుగా సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచపల్లి సిద్ధారెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, జయరామిరెడ్డి, చైతన్య గంగిరెడ్డి, మడకశిర సోంకుమార్, నరసేగౌడ్, రామకృష్ణారెడ్డి, శివశంకర్, రీలర్ల అసోసియేషన్ నాయకులు ఖలీల్, ముస్తఫా, అన్సార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, మడకశిర, రాయదుర్గం, కళ్యాణదుర్గం, పట్టు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ కుటుంబ సభ్యునికి పరామర్శ

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ మండల మాజీ కన్వీనర్ శ్రీరాములు యాదవ్ అపెండిక్స్ ఆపరేషన్ చేయించు కొని అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకొంటు ఉండగా ఇంటికి వెళ్లి ఆరోగ్యపరిస్తితి గురించి తెలుసుకొని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆమెతోపాటుగా వెంకట రమణ ఆంజనేయులు సూర్యనారాయణ, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు కొనాపురం సుబ్బు, మారుతి ప్రసాద్, మంజునాథ్, వాసుదేవరెడ్డి,గ శ్రీనివా సులు ఆది,,మద్దిలేటి, రమేష్ ఆసీఫ్ ,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సామాజిక తనిఖీ నిర్వహిస్తారా....ఒత్తిళ్లకు తలొగ్గుతారా..?

విశాలాంధ్ర-గుడిబండ: మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ పకడ్బందీగా నిర్వహిస్తారా అంటూ మండల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 7 కోట్ల రూపాయలు బిల్లులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో యస్.రాయాపురం,రాళ్ళపల్లి,మోరుబాగలు, కరికెర,జంబలబండ, శంకరగల్లు,,మందలపల్లి, దేవరహట్టి,తాళ్ళకెర,తదితర గ్రామాల్లో రైతులకు సంబంధించిన భూములలో సరిహద్దు కందకాల పనుల్లో భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ సందర్భంగా కర్నాటక రాష్ట్రం బెంగళూరు నగరానికి వలస వెళ్లిన వ్యక్తుల పేరిట ఉపాధి బిల్లులు రావడంపట్ల గ్రామాల్లో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా పంచాయతీ రాజ్ శాఖ,ఆర్టికల్చర్, సర్వ శిక్ష అభియాన్ తదితర పనులలో కూడా సామాజిక తనిఖీ నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో తూతూ మంత్రంగా సామాజిక తనిఖీలు నిర్వహించి రాజకీయ నాయకుల ఒత్తిళ్ళకు తలొగ్గి మామూలు తీసుకొని అరకొరగా రికవరీలు రాసి ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి సామాజిక తనిఖీ అధికారులు ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ళకు తలొగ్గి తూతూ మంత్రంగా నిర్వహిస్తారా లేక పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వం సొమ్మును పక్కదారి పట్టకుండా చూస్తారా వేచిచూడాలి.

నియోజకవర్గస్థాయి పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు నియోజ కవర్గస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వారి ఉత్తర్వులు మేరకు ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమానికి సంబంధించి ఇంతవరకు వార్డు సచివాలయ స్థాయి మండల స్థాయిలో విజయం సాధించిన వారికి నియోజకవర్గస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్ రూరల్ బత్తలపల్లి తాడిమర్రి ముదిగుబ్బ మండలాలకు సంబంధించిన వారికి మహిళలకు 5 క్రీడా పోటీలు పురుషులకు 5 క్రీడా పోటీలు మొత్తం 50 గేమ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ నియోజకవర్గ స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కో కో, కబడ్డీ, బ్యాట్మింటన్ క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానములో క్రికెట్, వాలీబాల్, ఆర్డిటి క్రీడా మైదానం నందు కోకో, కబడి, అలాగే కళాజ్యోతి నందు బ్యాడ్మింటన్ నిర్వహిస్తామని తెలిపారు. సకాలంలో క్రీడాకారులు తెలిపినచోట్ల చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

రేపు ఇరిగేపల్లి చింతతోపు వేలం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇరిగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 2023-2024వ సంవత్సరానికి చింత ఫలసాయం కు గురువారం ఉదయం 10 గంటలకు ఇరిగేపల్లి బస్టాండ్ లోని కరకట్ట వద్ద బహిరంగ వేలంను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనేవారు 5000 రూపాయలు దరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. చింత పలాసహాయాన్ని దక్కించుకున్న వారు 50 శాతం మొత్తాన్ని అప్పుడే చెల్లించి మిగిలిన మొత్తాన్ని 24 గంటల లోపల చెల్లించవలసి ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో వ్యాపారస్థులు వేలం పాటలో పాల్గొని చింత పలాసహాయాన్ని పొందాలన్నారు.

ధర్మవరం రోడ్లు గుంతలమయం

విశాలాంధ్ర-ధర్మవరం: నేడు ధర్మవరం పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారడంతో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు మరోసారి మంగళవారం ఆర్ఎంపీ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతల మయంగా మారిన ధర్మవరం పట్టణ రహదారుల దుస్థితి పై ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే ఒక నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రోడ్లను బాగు చేయకపోవడంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు గుర్తు చేశారు. అధికారులు పట్టించుకోని పక్షంలో పట్టణ ప్రజల అభిప్రాయం తీసుకొని వారి అదృష్టం మేరకు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందిస్తామని వారు తెలిపారు. రోడ్లను అధికారులు వారం రోజు లలో మరమ్మత్తులు చేపట్టకపోతే మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల అనుచరులు డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, తుంపర్తి పరమేష్, గోట్లూరు చంద్ర, దుస్సా కృష్ణ, బోడగల గిరిధర్, నబి రసూల్, నారాయణస్వామి యాదవ్, రాప్తాటి రాము, ఏలుకుంట లక్ష్మీనారాయణ, గంధమనేని నారాయణస్వామి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టు రైతులు, రిడర్ల సమ్మెకు సంఘీభావం తెలిపిన గోనుగుంట్ల అనుచరులు : పట్టణంలోని స్థానిక సిరికల్చర్ కార్యాలయం వద్ద పట్టు రైతులు వీలర్లు గత ఏడు రోజులుగా సమ్మె చేపట్టారు. వీరి సమ్మెకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనుచరులు పూర్తి మద్దతుతో తమ సంఘీభావాన్ని తెలిపారు.అనంతరం గోనుగుంట్ల అనుచరులు డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, దుస్సా కృష్ణ, తుంపర్తి పరమేష్,రాప్తాటి రాము మాట్లాడుతూ న్యాయ మైన కోరికలు తీర్చడంలో ప్రభుత్వం మొండి మైకరిని మానుకోవాలని తెలిపారు. ఇన్సెంటివ్ బకాయిలను ఐదేళ్లు ఇవ్వకుండా పట్టు రైతులను వైసీపీ దగా చేస్తోందని వారు మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని నాలుగున్నర సంవత్సర అయినా కూడా అమలు కాకపోవడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతుల సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రియల్స్ సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, అచ్యుత, సుబ్రహ్మణ్యం, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా

జిల్లాలో 28,127 సంఘాలలోని 2,77,571మంది సభ్యులకు రూ.215.63 కోట్ల లబ్ధి : జిల్లా కలెక్టర్ పి.అరుణ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి: అనంతపురం జిల్లా ఉరువకొండ నుంచి వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగవ విడత ఆర్థిక సహాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఏ రమణారెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఓబులపతి, పుడా చైర్మన్ లక్ష్మీ నరసమ్మ, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య,మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం కింద నాల్గవ విడతలో భాగంగా జిల్లాలో 28,127 సంఘాలలోని 2,77,571 మంది సభ్యులకు రూ.215.63కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు.వైఎస్సార్ ఆసరా పథకం కింద 2020 సెప్టెంబర్ 11వ తేదీన మొదటి విడతలో భాగంగా జిల్లాలో 27,941 సంఘాల సభ్యులకు రూ. 214.37 కోట్లు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఈ పథకం కింద రెండవ విడతలో భాగంగా 2021 అక్టోబర్ 7వ తేదీన జిల్లాలో 28,071 సంఘాల సభ్యులకు 217.11 కోట్ల రూపాయలు లబ్ధి కలిగిందన్నారు. మూడో విడత 28127 మహిళా సంఘాలకు.216.55 కోట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. అక్క చెల్లెమ్మల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని, వారి కుటుంబానికి సుస్థిరమైన ఆదాయం రావాలని, వారు సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకొని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ లక్షాధికారులు కావాలనే మంచి ఆలోచనతో వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయ ఆవరణములో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇవ్వగలం పాదయాత్రలో ఎన్నో ప్రజా సమస్యలను తెలుసు కొని, పరిష్కరించే దిశలో కృషి చేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్ తరాలకు గొప్ప నాయకుడుగా నారా లోకేష్ ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, పరిస్సే సుధాకర్, అంబటి సనత్, మారుతి స్వామి, బోయ రవిచంద్ర, పురుషోత్తం గౌడ్, మద్దిలేటి, పోతుకుంట లక్ష్మన్న, పల్లపు రవీంద్ర,రాళ్లపల్లి షరీఫ్, అత్తర్ రహీం,బొట్టు కృష్ణ, కేశగాల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నూరు విజయ్ చౌదరి, తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమల,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇర్షాద్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మధుసూదన్, ఉపాధ్యక్షులు బాలు లింగమయ్య,, నియోజకవర్గ అధికార ప్రతినిధి సుధాకర్ నాయుడు,ఎన్.బి.కె హరి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాట్య కళాకారుల నాట్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాంస్కృతిక మండలి లో సోమవారం రాత్రి అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ లలితా నాట్య కళానికేత నాట్యాచార్యులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, శిష్య బృందం 60 మందితో అంతా రామమయం అను నృత్య రూపకం ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈనాట్యం రామునికి నృత్య నీరాజనంగా వారు సమర్పిం చారు. అనంతరం బాబు బాలాజీ కమలా బాలాజీ మాట్లాడుతూ ఇటువంటి అవకాశం మాకు రావడం తాము ఎంతో గర్విస్తున్నామని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకార దర్శి వేదవ సకల కళా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆనంద్ సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్న కుమార్ పురుషోత్తం రెడ్డి రమేష్ లు కూడా విచ్చేసి నాట్యం చేసిన వాటికి వారు ముద్దులైనారు. ఇటువంటి నాట్య కలను చిన్నారులకు నేర్పించి ప్రదర్శన ఇవ్వడం పట్ల బాబు బాలాజీ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బాబు బాలాజీ లు అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రసిద్ధిగాంచిన శిల్పకళాక్షేత్రం లేపాక్షి వీరభద్రస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం బుధవారం ఉదయం 9.30 గంటలకు జరుగుతుందని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నరసింహరాజు,ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఎన్నికైన కమిటి సభ్యులచే ఆలయం ధర్మకర్తల ప్రమాణా స్వీకారం చేయించడం జరుగుతుందని తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా దేవాలయ ధర్మకర్తల మండలి నియామకం జరగనే లేదు వీటిని దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రజాప్రతినిధులు ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి కసరస్తు చేసారు. అయితే అధికారులు ధర్మకర్త పేరును తెలుపకపోయినా చోలసముద్రం గ్రామానికి చెందిన కరణం రమా నందన్ చైర్మన్గా పగ్గాలు చేపడతాడని సమాచారం.

అంగన్వాడిల పోరాటం వల్ల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - పెనుకొండ : గత 42 రోజులుగా అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం అంగన్వాడీల విజయోత్సవ సభ పెనుకొండ తాహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి వర్కర్స్ కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపిస్తూ విజయోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వివిధ రూపాలలో అంగన్వాడీలు పోరాటాలు నిర్వహించడం జరిగింది. అనేక నిర్బంధాలు ఏస్మా చట్టాలు తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించిన బెదరకుండా ఐక్యంగా పోరాడి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి 11 డిమాండ్లు సాధించుకోవడం జరిగింది. సమస్యలు ఉన్నంతకాలం పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి, బాబావలి, తిప్పన్న, పెద్దన్న ,గంగాధర్, వెంకట రాముడు, జయమ్మ, బావమ్మ, వరలక్ష్మి, పార్వతమ్మ, అనిత, శ్యామల గౌరీ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 24,జనవరి 2024

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

గ్రామ గ్రామాన...గడపగడపకు... ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన ఉషశ్రీ చరణ్ రెడ్డి

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు, కులమతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా, అన్ని వర్గాలకు అందుతున్నాయని జగనన్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని, పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ని గెలిపించాలని మహిళా శ్రీ సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి గోరంట్ల మండలంలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు, మంగళవారం గోరంట్ల మండలంలోని గౌని వారి పల్లి పంచాయతీలో గల గౌనివారిపల్లి సీనపల్లి, కమ్మలవాండ్లపల్లి, భగవంతంపల్లి, చెట్లమొరంపల్లి గ్రామాలలో పర్యటించి, వాడవాడల గడపగడపకు వెళుతూ, అక్కా, చెల్లి ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి, అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ... అందరికీ చేతులెత్తి నమస్కరిస్తూ ముమ్మరంగా పర్యటిస్తున్నారు. గ్రామ గ్రామాన ఉష శ్రీ చరణ్ రెడ్డికి ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు, వైసిపి నాయకులు బాణాసంచా పెంచుతూ గజమాలలతో ఘనంగా సన్మానం చేశారు, అదేవిధంగా శినంపల్లి గ్రామంలో ఎగువ ప్రాంతానికి నీరు రావడంలేదని, వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని చరణ్ రెడ్డికి మహిళలు తెలిపిన తక్షణం వెంటనే ఎంపీడీవో రఘునాథ్ గుప్తాకు సమస్యను ఫోన్ ద్వారా తెలిపి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు, గౌని వారిపల్లి పంచాయతీలో సర్పంచ్ ప్రభావతి ఆది, మరియు ఎంపీటీసీ సునంద విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు, అలాగే కమ్మలవాండ్లపల్లి గ్రామంలో వైసిపి నాయకులు కిరణ్ బాబు తో పాటు వెంకటేష్, సీనంపల్లిలో రమనప్ప ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబురెడ్డి, మధుసూదన్ రెడ్డి, డీలర్ నారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ లు సోము, సానే శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మన్న తో పాటు మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, కామగారెడ్డిపల్లి గోవింద రెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘురాం రెడ్డి, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, శేఖర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రకృద్దిన్, మేదర్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర శంకర, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట శివారెడ్డి, నార్సింపల్లి హరినాథ్ రెడ్డి, మల్లెల ఆచారి,పులేరు సర్పంచ్ ప్రభాకర్ రావు, రామాంజనేయులు, బుల్లెట్ బాబు, శ్రీరాములు, వాసుదేవ నాయక్, సరోజ నాగే నాయక్,రంగారెడ్డి,పులేరు ఉప సర్పంచ్ శ్రీనివాసులు,నాగరాజు,రామ చంద్రారెడ్డి, జడ్పికో ఆప్షన్ డాక్టర్ భాషా, పాలసముద్రం చిన్న గంగప్ప, గోవిందరెడ్డి, వీర నారాయణరెడ్డి, నరేంద్ర రెడ్డి,అగ్రి డైరెక్టర్ లక్ష్మీరెడ్డి,ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పనులకు సీఎం గ్రీన్ సిగ్నల్

మాజీ ఎమ్మెల్యే విశ్వ కోరిన వెంటనే అంగీకరించిన సీఎం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. మంగళవారం వైస్సార్ ఆసరా కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్ళగానే వాటిని అక్కడి అక్కడే ఆమోదించారు. వీటిలో ముంపునకు గురైన బెలుగుప్ప మండలం జీడిపల్లి గ్రామ పునర్నిర్మించడానికి అవరమయ్యే చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ముంపు గ్రామాన్ని రూ.88 కోట్లుతో ఆదుకోకున్నట్లు తెలిపారు. హంద్రీనీవా సుజల స్రవంతిలో భాగంగా 75 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మిగిలి ఉన్న డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.68 కోట్లు మంజురుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పాటు పెన్నహోబిళంలో బీసీ బాలుర రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణానికి రూ.33 కోట్లు మంజురు చేస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల్లో 12 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల నిర్మాణానికి రూ.20 కోట్లు మంజురు చేస్తున్నట్లు సీఎం జగన్మోహన్ రెడ్డి వెల్లడించారు. 210 కోట్ల రూపాయలు పనులకు ముఖ్యమంత్రి ఆమోదించినట్లు అయ్యింది. దీనిపై విశ్వేశ్వరరెడ్డి జగన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ

6513 మంది సభ్యులకి గాను రూ.22.53 నగదు జమ

విశాలాంధ్ర - బత్తలపల్లి: జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో డ్వాక్రా సంఘాల మహిళలకు ఈన మాట ప్రకారం నాలుగు విడతలలో రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచిపోయారని బత్తలపల్లి ఎంపీపీ బగ్గిరి త్రివేణిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపిఎం సుదర్శనరాజు అధ్యక్షతన వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ బత్తలపల్లి మండలంలో 670 సంఘాలు 6513 మంది సభ్యులగాను రూ.2253 కోట్లు నిధులను మంజూరు చేసి వారి ఖాతాలలో జమ చేశామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. నాలుగు విడతల్లో ప్రతి సభ్యురాలు కూడా వారికి ఖాతాలకు జమ చేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన వ్యక్తి మన జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం జడ్పీటీసీ కోటి సుధా, మహిళా సంఘాల సభ్యులు కలిసి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, తనయుడు కాలవ భరత్ ఆధ్వరంలో పార్టీ కార్యాలయం నుండి లక్ష్మి బజార్, వినాయక సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, గిరిమలప్ప, లాలేప్ప, పొరాళ్ల పురుషోత్తం, బుదూరు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంకేతిక అభివృద్ధి ట్యాబ్లు పంపిణీ

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : విద్యార్థుల్లో సాంకేతిక అభివృద్ధి పెంపొందించేందుకు, నైపుణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ట్యాబ్లు పంపిణీ ప్రతిష్టత్మకంగా తీసుకోవడం జరిగిందని మండల వైకాపా బీసీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం డి. హీరేహాళ్ మండలంలోని పులకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను అందజేశారు. 8వ తరగతి నుండి నాణ్యమైన చదువుతో పాటు కంప్యూటర్ నాలెడ్జి కూడా పెరగాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సీఎం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమం లో విద్యా కమిటీ చైర్మన్ శ్రీ రంగారెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్,వైకాపా నాయకులు కాలువ తిమ్మారెడ్డి,సెకన్నా,పరిమేష్, జాంబన్న, వీరేష్ పాలుగోన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- యాడికి: మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో మంగళవారం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని క్లాస్ 1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి,తె దే పా మండల అధ్యక్షుడు రుద్రమ నాయుడు ఆద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేరంగుల నాగ శేఖర్ ,శ్రీనివాసులు, అది యాదవ్ ,గండికోట లక్ష్మణ్, పాల్గొన్నారు.

మాదిగల మహా సమ్మేళనంకు తరలిరండి

విశాలాంధ్ర - పామిడి : అనంతపురం జిల్లా కేంద్రంలో 31-01-2024 తేదీ అంబేద్కర్ భవనం నందు మాదిగల మహా సమ్మేళనం జరుగబోతోందన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారానికి రాని కులాలు అంతరించిపోతాయని మన అంబేద్కర్ మహాశయుడు ఆనాడే చెప్పాడన్నారు.మన హక్కుల సాధనకు మాదిగలకు ఉన్న శక్తిని చాటడానికి ఇంత కన్నా మంచి అవకాశం మరెప్పుడూ రాదు. ఏడు దశాబ్దాల స్వతంత్ర భారత అభివృద్ధిలో మనకు దక్కిందేంటన్నారు. ఏడేడు తరాలు దాటిన అమానవీయవృత్తుల్లోనే ఎందుకింకా మగ్గుతున్నాం అన్నారు. మాదిగ జాతి బిడ్డలారా సంఘటితమై ఉమ్మడి అనంతపురం జిల్లా మాదిగల ఐక్యత చాటుదాం అన్నారు. మాదిగ బిడ్డలారా మన రాజ్యాంగ హక్కులకై మనకు రావాల్సిన వాటాకై రాజ్యాధికారానికై ఉద్యమిద్దాం అన్నారు. రేపటి మన భావితరాలకు భద్రతను ఇచ్చే భవిష్యత్తు నిచ్చే భరతావనిని నిర్మిద్దాం అన్నారు. మన నిశ్శబ్దం, నిస్సహాయత, అనైక్యతే మన వెనుకబాటుకు కారణం అన్నారు. అందుకే మరలా చెబుతున్నాను ఉప్పెనలా ఉద్యమిద్దాం అన్నారు.మాదిగల మహా సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరింపజేశారు. పామిడి మండల వ్యాప్తంగా ఉన్న మాదిగ జాతి బిడ్డలందరూ అనంతపురంలో జరుగు మాదిగ సమ్మేళనంకు భారీగా ప్రతి ఒక్కరూ తరలిరావాలన్నారు.

జగనన్నను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్: జగన్మోహన్ రెడ్డి మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని మాజీ మంత్రి శంకర్ నారాయణ పేర్కొన్నారు. పట్టణం లోని పిడి రంగయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మంత్రి ఉషశ్రీ చరణ్ ఎంపీ రంగయ్య హాజరై వారు మాట్లాడుతూ మంత్రి ఉషశ్రీ చరణ్ కు పిడి రంగయ్య కు ఎలాంటి విభేదాలు లేవని వ్యక్తి కాదని వ్యవస్థ అయినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు విభేదాలు ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకోవడమే కొసమెరుపు. గత నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు ఒకే వేదికపై మంత్రి ఎంపీ కలిసిన దాఖలాలు లేవు. అయితే ఈ రోజే రెండు వర్గాలు పట్టణ ప్రజలు గుసగుసలాడారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-రాప్తాదు: నగరంలోని రాంనగర్ మైత్రీ వనం సర్కిల్ 80అడుగుల రోడ్డులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా రాప్తాదు టిడిపి నాయకులు మంగళవారం సాయంత్రం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నారాయణస్వామి, అధికార ప్రతినిధి వడ్డే నాగేంద్ర, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నరేష్, రాప్తాదు మండల తెలుగు రైతు అధ్యక్షుడు గోపాల్, సీసీ రాము కొత్తపల్లి రమేష్, సత్యప్ప పాల్గొన్నారు.

నేతాజీ విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆమె మాట్లాడుతూ పోరాటం అన్నది లేకపోతే సగం జీవితాన్ని కోల్పోయినట్లే అన్నారు సుభాష్ చంద్రబోస్. నేతాజీ చెప్పిన ఈ మాటల స్ఫూర్తిని అందుకుని అరాచక శక్తులపై పోరాడుదాం అని తెలియచేసారు ఆమెతోపాటు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.

ఘణంగా జయహొ బీసీ ర్యాలీ

విశాలాంధ్ర-నల్లమడ: నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా మంగళవారం టీడీపీ నాయకులు అభిమానులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీమంత్రి పల్లెరఘునాథరెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా టీటీడీ నాయకులు ఏర్పాటు చేసిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన జయహెూ బీసీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎర్రవంకపల్లి నుండి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీనీ ఘనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఎర్రవంక పల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 41 వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. అక్కడ ఉన్న టీడీపీ నాయకులకు ,కార్యకర్తలకు,గ్రామస్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ఈ బైక్ ర్యాలీ ఎర్రవంకపల్లి, కొత్తపల్లి తాండ, రెడ్డివల్లి, కమ్మవారి పల్లి, చంద్రాయన పల్లి , పాత బత్తలపల్లి ,ఎనుముల వారిపల్లి , నల్ల సింగయ్య గారి పల్లి, నల్లమాడ క్రాస్, రాగానిపల్లి, గోపేపల్లి, రామాపురం, బొగ్గలపల్లి వరకు అక్కడి నుండి కదిరి గట్టు క్రాస్ మీదుగా పులగంపల్లి, దొన్నికోట, చెర్లోపల్లి, మూలప్ప గారి పల్లి, మసకవంకపల్లి, కురమాల, గంగాపురం, చౌటకుంటపల్లి, ఎద్దుల వాండ్లపల్లి, ఎద్దుల వాండ్లపల్లి తండా, నల్లమాడ మెయిన్ రోడ్డు, బడవాండ్లపల్లి, బాసంవారిపల్లి క్రాస్, ఆరవ వాండ్ల పల్లి నుండి నల్లమాడ హై స్కూల్ రోడ్, పాత ఊరు మీదుగా నల్లమాడ ఆర్టీసీ బస్టాండ్ వరకు ఈ బైకు ర్యాలీ సాగింది. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ, జన సేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,టీడీపీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొత్తచెరువు : కొత్త చెరువులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. టిడిపి అధికారంలోకి రావాలని యువగలం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర నిర్వహించారని ప్రజల నుండి భారీ స్పందన లభించిందన్నారు కావున రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసే టిడిపి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ ,టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, కాంటాక్ట్ లక్ష్మీనారాయణ ,సప్లయర్స్ రామ్మోహన్ ,వైవి మురళి ,శేషప్ప, పెద్దన్న ,శివ ,తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు భరతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్న, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు, యువగలం రథసారథి నారా లోకేష్ బాబుకి అండదండగా ఉంటూ వాలంటర్ గా ఉంటూ నియోజకవర్గానికి చెందిన రాకేష్ చౌదరి, విష్ణు వికాస్ ను ఘనంగా సన్మానించిన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానులు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-రాప్తాదు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఆత్మకూరు మండలంలో కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నారాయణస్వామి, మనోరంజని, అనుమప్ప చౌదరి వేణుగోపాల్, శశాంక్, అంకె ఆనంద్, బొమ్మయ్య లక్ష్మీదేవమ్మ, బాలఉజ్జినప్ప, కందుల ఓబుళపతి జగదీష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

విశాలాంధ్ర - కొత్తచెరువు : మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల రహదారులను అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, కన్వీనర్ శ్రీనివాసులు,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు.మండల పరిధిలోని ఇరగంపల్లి నుండి తలమర్ల వెళ్లే రహదారి నిర్మాణానికి గత టిడిపి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి 50% పనులను కూడా పూర్తి చేశారు. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరోడ్డు పనులను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఆ దారి గుండా వెళ్లాలంటే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రహదారి గుండా పాదయాత్ర చేయదానికి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి రారున్నారని ఆయనకు ప్రజలని ఓటు అడిగే అర్హత లేదన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, పివి శివప్రసాద్, బోయ రాజు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం,వెంకటేశు, డ్రైవర్ కేశప్ప, ఆలకుంట పెద్దన్న ,సురేష్, రాహుల్, రవి,సప్లయర్స్ రామ్మోహన్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : మండల పరిధిలోని కొండకుమర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంళవారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టిడిపి శ్రేణులు, అభిమానులు మధ్య తెదేపా నాయకులు కేక్ కోసం మంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీట్ల సుధాకర్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెరి పి టి అంజన్నప్ప, పార్లమెంట్ రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, తెలుగు యువత జై చంద్రారెడ్డి, కొండే ఈశ్వరయ్య, నాయకులు అంజిరెడ్డి, సాంబశివారెడ్డి, జరిపిటి ప్రసాద్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ముదిగుబ్బ : మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ బస్ షెల్టర్ నందు, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్య ంలో స్వతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేకు కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను,భరతమాత కన్న వీరులలో నేతాజీ ఒకరు, మన దేశానికి వారుచేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ బాబు, తుమ్మల మనోహర, గోనుగుంట్ల రామాంజనేయులు, మల్లెల నారాయణస్వామి, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు గోగుల రమణ, ఆర్ఎంపీ డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, నంద, రంగనాయకులు, పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహ ముందు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో కేకు ను కట్ చేసి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, హాస్పిటల్ మాజీ కమిటీ చైర్మన్ శివకుమార్, క్లస్టర్ ఇన్చార్జులు లక్ష్మీనరసప్ప, భీమరాజు, సర్పంచ్ నారాయణప్ప, మాజీ సర్పంచులు నారాయణప్ప, సన్నమారప్ప, మహంతేష్, మాజీ వైస్ ఎంపీపీ రాజేంద్ర, మాజీ ఎంపిటిసి నజీర్, క్రిష్టప్ప, భోజరాజు, తెదేపా నాయకులు బూదిపల్లిజయ రామప్ప, కొంకల్లు రామాంజనేయులు, గంగాధర్, బాధిపల్లప్ప, నాగేంద్రప్ప, బంగెప్ప, మంజునాథ్, గిరీష్, సిటీస్వామి, నాగరాజు, చిత్రశేఖర్, జయన్న, రమేష్, రామచంద్ర, మంజునాథ తెదేపానాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలకు కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-గుడిబండ: ఆడదాం ఆంధ్ర కీడు పోటీల్లో భాగంగా మంగళవారం మండలస్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేత అయిన వారికి నియోజకవర్గాల స్థాయికి ఎంపికైన క్రికెట్ టీం దేవరహట్టి, వాలీబాల్ టీం కొంకల్లు, బ్యాట్మింటన్ టీం గుడిబండ జట్లకు నూతన క్రీడా కిట్లను ఎంపీడీవో రామారావు, ఎంపీపీ రాధమ్మ అందజేశారు. ఈ క్రమంలో మండల స్థాయి విజేతులైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో పోటీపడి గెలవాని అభినందించారు . ఈ కార్యక్రమంలో క్రికెట్ వాలీబాల్ బ్యాట్మెంటన్ విజేతలు పాల్గొన్నారు.

30న మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో ఈనెల 30వ తేదీన మంగళవారం మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా తెలిపారు, వ్యవసాయం, ప్రాథమిక విద్య, పశుపోషణ, మైనర్ ఇరిగేషన్, స్త్రీ మరియు శిశు సంక్షేమం, ప్రాథమిక ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా, అటవీశాఖ,పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణం,విద్యుత్ శక్తి,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీలు, రాష్ట్ర రోడ్డు ప్రమాణ సంస్థ, వెలుగు శాఖ, రోడ్లు మరియు భవనాలు శాఖజ్ సాంఘిక సంక్షేమం శాఖ, పట్టు పరిశ్రమ శాఖ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, రెవెన్యూ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

బత్తలపల్లిలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బత్తలపల్లి: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు బత్తులపల్లి లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు చేశారు. మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, తెలుగు రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, నెట్టం రమణ, తరిగోపుల చౌదరి, అయ్యప్ప, తాళ్లూరి సతీష్, విశ్వనాధ్, బాలాంజనేయులు, చిట్రా నాగభూషణ, బోయపాటి రాము, గోనుగుంట్ల కిరణ్, వాల్మీకి లక్ష్మీనారాయణ, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి ఎన్టీఆర్ సర్కిల్ నందు యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ముదిగుబ్బ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం వ్యవస్థాపకులు తాతయ్య నందమూరి తారక రామారావు స్ఫూర్తితో, తండ్రి చంద్రబాబు నాయుడు , అడుగుజాడల్లో 3వ తరం నాయకుడిగాతెలుగు నేలపై నవ్యాంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం, భావితరాల అభ్యున్నతి కొరకుఆత్మవిశ్వాసమే ఆయుధంగా మలుచుకొని, ప్రతి ఒక్కరికి భవిష్యత్తుకు భరోసానిస్తూ తెలుగు ప్రజల ఆదరణ ఆశీస్సులతో తిరిగి తెలుగుదేశం పార్టీని ప్రగతి పట్టాలపై ఎక్కించడానికి, ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నేనున్నానని ధైర్యం నింపిన యువనాయకుడు, నిత్య సాహసికుడు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్ణం ప్రభాకర్, రమేష్ బాబు తుమ్మల మనోహర, కోట్ల బాబి, వినోద్ బాబు, చికెన్ తిరుపాలు, మల్లెల నారాయణస్వామి, గద్దం మోహన, చరణ్,స్టూడియో అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని తెదేపా కార్యాలయం నందు మంగళవారం యువ నాయకులు యువతరమై నినదిస్తూ వసుపు జెండా అభ్యున్నతి ధ్యేయంగా భావితరాల భవిష్యత్తు బాసటగా ప్రతి కార్యకర్తకు అండ దండగ నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41 వ జన్మదిన సందర్భంగా పట్టణం లోని శత లింగేస్వర స్వామి దేవాలయం నందు నారలోకేశ్ కుటుంబ సభ్యుల పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించారుఅనంతరం కార్యాలయం నందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు కే వి చలపతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - హిందూపురం: బిజెపి రాష్ట్ర నాయకులు కే.వి. చలపతి జన్మదినం సందర్భంగా, చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు మంగళవారం రక్తదానం నిర్వహించారు. రక్తదానం చేసిన యువకులకు కేవీ. చలపతి చేతుల మీద ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో వున్న పేషంట్లకు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు కె.వి చలపతి, విశ్వకర్మ యోజన రాష్ట్ర కో కన్వీనర్ బంగారు చంద్ర, అశ్వత్థ నారాయణ స్వామీజీ, ఆర్టీసీ జగదీష్, రామాంజనేయులు, బిజెపి టౌన్ ఉపాధ్యక్షులు నాగరాజు తోపాటు ప్రభుత్వ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.